కె.రాజేశ్వరి

# డిస్కౌంటు ఫోను డిస్కనెక్షను!

ఉదయం పదకొండు గంటలయింది. అప్పుడే పనులన్నీ పూర్తిచేసుకుని, ముఖం కడుక్కుని వచ్చి, పేపరు తీసుకుని సోఫాలో కూలబడింది మాలతి. హెడ్‌లైన్లన్నీ గబగబా చదివింది. టీవీలో ఏ ఛానెల్‌లో ఏ సినిమా ఉందో పేపర్లో చూసి, తనకిష్టమైన సినిమా ఏదీ లేక, విసుక్కుంది. టేప్ రికార్డర్‌లో పాత సినిమా పాటలు వింటూ పేపరు తిరగేస్తోంది. ఇంతలో ఫోన్ మోగింది. రికార్డర్ వాల్యూం తగ్గించి, ఫోన్ తీసి 'హలో' అంది.

అట్నుంచి వస్తున్న మాటలు వింటుంటే మొహం కోపంతో ఎర్రబడింది. ఏం మాట్లాడాలో తోచలేదు. అట్నుంచి అదేమాట. ఠక్కున ఫోన్ పెట్టేసింది.

ఆ మాటల్ని తలుచుకుంటేనే కంపరంగా ఉంది. ఎవడో వాడు.. ఎంత అసహ్యంగా మాట్లాడేడు! తలచుకుంటేనే కంపరంగా ఉంది. ఆలోచనల్లో ఉండగానే మళ్ళీ ఫోను మోగింది. తీసింది.

''హలో! ఏం మాట్లాడకుండా పెట్టేసేవేం? ప్రక్కనే ఎవరైనా ఉన్నారా? చెప్పు'' మళ్ళీ అదే గొంతు. ఇందాకటిలాగే అసభ్యంగా ఏదో మాట్లాడుతున్నాడు. వెంటనే ఫోను పెట్టేసింది. ఏం చెయ్యాలో తోచలేదు. అటూ ఇటూ పచార్లు చేస్తూ ఆలోచనలో పడింది.

ఈలోగా భర్త భోజనానికి వచ్చేడు. మౌనంగా వడ్డించింది. అతను 'అలా ఉన్నావేం?' అని అడిగేడు, కూర్చుంటూ.

''ఏంలేదు. కాస్త తలనొప్పిగా, ఉంది.'' అన్నది. ఈలోగా మళ్ళీ ఫోను. ఆమె అదిరిపడింది. తను ఎత్తకుండా కార్డ్‌లెస్ ఫోను తెచ్చి భర్తచేతికిచ్చింది. అతను ''హలో!'' అన్నాడు.

అట్నుంచి వస్తున్న మాటలు వింటూనే నవ్వి, ''కాదండీ! ఇది ఎయిర్‌పోర్టు!'' అంటూ నవ్వుకుంటూ ఫోన్ పెట్టేసేడు.

''రాంగ్ నంబర్'' అన్నాడతను. మాలతి తేలిగ్గా ఊపిరి పీల్చుకుంది.




ఆరోజు గడిచింది. మర్నాడు మళ్ళీ అదేటైముకి ఫోను. అదేగొంతు.. అవే మాటలు. ఆమె కోపంతో నిలువెల్లా వణికిపోయింది. ఠక్కున ఫోన్ పెట్టేసింది. ఆ తర్వాత గంటలో నాలుగైదుసార్లు ఫోన్ మోగింది. మొండిగా ఫోన్ తియ్యకుండా ఊరుకుంది.

భర్త ఒంటిగంటకి భోజనానికి వస్తూనే ఆమెమీద మండిపడ్డాడు.

''ఎన్నిసార్లు ఫోన్ చేసినా తియ్యలేదు. ఎక్కడికెళ్ళావ్?''

''నేనెక్కడికీ వెళ్ళలేదే? ఇంట్లోనే ఉన్నాను.''

''మరి, నేను అన్నిసార్లు ఫోన్ చేస్తే ఒక్కసారయినా తియ్యచ్చుకదా? ఏం చేస్తున్నావ్?''

''అదీ.. నేను..'' ఏం చెప్పాలో, ఎలా చెప్పాలో అర్థంకాలేదు.

''నేను సాయంత్రం ట్రైనుకి అర్జెంటుగా హైద్రాబాద్ వెళ్ళాలి. బేంక్‌లోంచి డబ్బులు డ్రా చెయ్యమని చెప్పడానికి నాలుగైదుసార్లు చేసేను. ఇంట్లోనే ఉండి ఫోన్ తియ్యలేదంటే ఏమనుకోవాలి? నిర్లక్ష్యం కాకపోతే? ఇప్పుడు బేంక్ మూసేలోగా డబ్బులు ఎలా తెస్తాను? ఎలా వెళ్తాను? అసలు మనకి ఫోనెందుకు? తీయించేస్తేసరి'' గట్టిగా అరుస్తూనే బేంక్ పాస్‌బుక్, చెక్‌బుక్ తీసుకుని హడావుడిగా భోజనం చెయ్యకుండానే వెళ్ళిపోయేడు. మాలతికి కంటనీరు తిరిగింది.

అతను ఊరికెళ్తే ఒంటరిగా ఎలా ఉండడం? భయంగా ఉంటుంది. ఆ ఫోన్‌లో వాగుతున్న వాడెవడో.. ఏకంగా ఇంటికే వస్తే? అమ్మో! ఏం చెయ్యాలి? ఆమె ఆలోచనల్లో ఉండగానే భర్త రాజారాం ఇంటికొచ్చేసేడు. పాస్‌బుక్, చెక్‌బుక్ ఆమె మీదకి విసిరికొట్టేడు.

''బేంక్ మూసేశారు. ఇంకో గంటలో ప్రయాణం కావాలి. డబ్బుల్లేకుండా ఎలాగే? నీ నిర్లక్ష్యం పాడుగాను. నీకు మొగుడంటే లెక్కలేదు.. నాఖర్మ..''



## అప్పు

రాహుల్: "నా లెటర్ అందిందా?"
అనిల్: "ఒక లెటర్ అందింది, కానీ నీ అప్పు తీర్చమని రాసిన లెటర్ మాత్రం అందలేదు."

## పేరు

టీచర్: "మీరిద్దరూ హోమ్‌వర్క్ చేయనందుకు పనిష్మెంట్‌గా మీ పేర్లు వందసార్లు రాయండి."
ఆ ఇద్దర్లో ఒకడు: "ఇది అన్యాయం సార్! వాడి పేరేమో రవి. వాడు ఒక నిమిషములో వంద సార్లు రాసేయగలడు. నాపేరేమో కామాక్షిపురం అనంత పద్మనాభ వెంకటరమణ అయ్యంగార్!"

## భారం

ఒక అబ్బాయి ఒక ముసలాయనని అడిగాడు- "జీవితంలో అన్నింటికన్నా పెద్దభారం ఏది?" అప్పుడా ముసలాయన బాధగా ఇలా అన్నాడు- "మోయడానికేమీ లేకపోవడం?"

## పాలు

పాలవాడితో ఇంటావిడ: "నిన్న పాలుపోయలేదేం?"
పాలవాడు: "ఏం చేయమంటారమ్మా? నిన్న నీళ్ళు రాలేదు!"

## ఒక్కసారి

'ఏంటి పిన్నిగారూ, బాబాయిగారు ఈమధ్య అలా చిక్కిపోతున్నారు?"
"ఏమోనమ్మా, అక్కడికీ రోజుకోసారి అన్నం పెడుతూనేవున్నా!"

- సింధు (హైద్రాబాద్)

ఇంకా ఏదో అనబోతూండగా ఫోన్ మోగింది. విసుగ్గా తీసి, "హలో" అన్నాడు. అట్నుంచి వస్తున్నది వింటూనే,

"ఎవడ్రానువ్వు? రోజుకోటి అడుగుతున్నావ్? ఇది కామధేను మిల్క్‌పార్లర్ కాదు. కాశ్మీర్ మిలిటెంట్‌ది. మరోసారి ఫోన్ చేసేవంటే జాగ్రత్త! నెంబరు సరిగ్గా చూసుకోలేవా? కళ్ళులేవా? చదువురాదా? ఫూల్!!" అంటూ ఛెడామడా తిట్టేసి, ఫోన్ పెట్టేశాడు.

"ఏంటలా చూస్తూ నించోడం.. త్వరగా అన్నం పెట్టు" అన్నాడు. ఆమె గబగబా అన్నీ టేబిల్‌మీద సర్దసాగింది. ఈలోగా అతను ఫోన్ చేసి ఎవరితోనో మాట్లాడేడు. అతని మాటల్నిబట్టి మర్నాడు ప్రయాణం అవుతున్నాడని గ్రహించింది. అతనిది ప్రథమకోపం. అసలే ఎండలో వచ్చాడు. ఆకలి.. పని అవలేదు.. భోజనం అయేక అలసట, ఆకలి, కోపం తగ్గి, కాస్త చల్లబడ్డాడు.

భోజనాలయ్యేక అన్నీ సర్దేసి, అతని మూడ్ చూసి మాలతి మెల్లిగా వచ్చి ప్రక్కన కూర్చుని ఫోన్‌లో ఎవడో మాట్లాడుతున్న విషయం చెప్పింది.

"వాడేననుకుని నేను ఫోన్ తియ్యలేదు. మీరున్నప్పుడు వచ్చిన ఫోన్ కూడా వాడే అయి ఉంటాడు. మగగొంతు వినగానే ఏదో పనికిరాని ఎడ్రస్ అడుగుతున్నాడనుకుంటాను. నేను తీస్తే అలా వాగుతున్నట్లున్నాడు" అంది.

అతను ఆలోచనలో పడ్డాడు. ఈలోగా మళ్ళీ ఫోను రింగయ్యింది. అతను మాలతిని పిలిచేడు. ఆమె భయంగా చూసింది.


"నువ్వే ఫోను తియ్యి. నేను కార్డ్‌లెస్‌లో వింటాను. చూద్దాం. ఏం భయపడకు. శుభ్రంగా నోటికొచ్చినట్టు తిట్టు. నేనున్నాగా- ఫర్వాలేదు!"

మాలతికి తప్పలేదు. మెల్లిగా వెళ్ళింది. తీసేలోగా ఫోన్ రింగ్ ఆగిపోయింది.

అతను విసుక్కున్నాడు. "చదువుకున్నదానివి. ఎవడో ఫోన్లో ఏదో వాగితే అంతలా భయపడ్డం, బాధపడ్డం దేనికి? ఇదే నీకు ఎదురుగా మాట్లాడితే ఏం చేస్తావు?" అన్నాడు.

మాలతి వెంటనే రోషంగా "పళ్ళు రాలగొడతాను!" అంది.

"గుడ్, ఇప్పుడూ నోటితో ఆమాటే ఫోన్‌లో చెప్పు. అనవసరంగా బుర్ర పాడుచేసుకుని, నాపన్లు పాడుచెయ్యకు" అన్నాడు.




మళ్ళీ ఫోను. మాలతి "హలో" అంది. ఫోన్లో ఆమె ఆడబడుచు కూతురు సుధ, "ఏంటత్తా! ఇందాక చేసేను. ఇంట్లో లేవా?" అంది.

"అబ్బే! పెరట్లో ఉన్నాను. వచ్చేలోగా కట్ అయింది" అంది తేలిగ్గా.

"రేపు ఉదయం మావారు ఊరెళ్తున్నారు. నాలుగు రోజులదాకా రారు. నేనొక్కర్తినీ ఉండలేను. నాకు సాయంగా వస్తావా?" అడుగుతోంది.

మాలతి ఏదో చెప్పేలోగా రాజారాం అందుకుని, "సుధా! అత్త తప్పకుండా వస్తుంది. తనూ మీ ఇంటికి రావాలనే అనుకుంటోంది" అన్నాడు.

"థాంక్స్ మావయ్యా. ఉంటాను." సుధ ఫోన్ పెట్టేసింది.

రాజారాం ఆమెతో, "ఈ పిచ్చిఫోన్లూ, గొడవా వదిలేసి, నాలుగు రోజులు నేనూ ఉండనుగా, వెళ్ళి సుధ దగ్గరుండు. ఇద్దరికీ మంచిదేకదా?" అన్నాడు.

మాలతి తలూపింది. ఆరోజు మరి ఫోన్లు రాలేదు.

అతను బయల్దేరే ముందు మళ్ళీఫోను. భర్తకి సైగ చేసి, తను వెళ్ళి ధైర్యంగా ఫోన్ తీసింది. మళ్ళీ అదే గొంతు... అవే అసభ్యపు మాటలు.

వెంటనే మాలతి "రాస్కెల్! ఎవడ్రానువ్వు? వెళ్ళి మీ అమ్మతో వాగరా!" అంటూ గట్టిగా అరిచింది. రాజారాం ఉలిక్కిపడి ఫోన్ పెట్టేసి బయటికొచ్చేడు. మాలతి ముఖానికి పట్టిన చెమట తుడుచుకుంది. రాజారాం నవ్వేడు.

"గుడ్! అలా ఉండాలి. ధైర్యంగా మాట్లాడేవుకదా. ఇంకేం.. అయినా సుధ రమ్మందికదా- వెళ్ళు.. చూడూ- ఈ ఫోన్‌కాల్స్‌కి భయపడి మాత్రం కాదు. దానికి సాయం. చిన్నపిల్ల- కొత్త సంసారం, కదా!" అన్నాడు.

సరేనంది మాలతి.

మర్నాడు అతను ఊరెళ్ళేక తలుపులు జాగ్రత్తగా లాక్‌చేసి, సుధా వాళ్ళింటికి వెళ్ళింది. చాలాసేపు బెల్ కొట్టాక, సుధ వచ్చి తలుపు తీసింది. ఆమె ముఖం ఏదోలా ఉంది. కళ్ళు ఎర్రగా ఉన్నాయి.

"ఇదేంటే? సాయంత్రం నిద్రపోతున్నావా? మొహం అలా ఉందేం? మీవారిని వదిలి ఉండలేకపోతున్నావా? నువ్వూ సరదాగా వెళ్ళవలసింది కదా?" అంది నవ్వుతూ.

"సరదా! ఆయన్నొదిలి ఉండలేకపోవడం.. ఇవొక్కటే తక్కువయేయి నా బతుక్కి" సుధ అంటుంటే, విస్తుపోయి చూసింది మాలతి.

"ఏంటి సుధా! అలా మాట్లాడుతున్నావు? ఏమయిందే?"

సుధ ఓసారి మాలతివేపు చూసి, "అత్తా!" అంటూ ఆమెమీద వాలిపోయి వెక్కి వెక్కి ఏడ్చింది. మాలతికేం అర్థంకాలేదు. కాస్సేపలాగే వదిలేసి, మెల్లిగా బుజ్జగిస్తూ అసలు విషయం అడిగి తెలుసుకుంది.

ఎవడో రోగ్ ఫోన్లో ఇష్టం వచ్చినట్టు అసభ్యంగా మాట్లాడుతున్నాడట. రెండు మూడుసార్లు విని, జవాబు చెప్పకుండా పెట్టేసిందట. ఈరోజు కూడా అలాగే ఫోన్ రాగానే ఊరికెళ్ళబోతున్న ఆమె భర్త ఫోన్ తీసేడుట. అవతలి వ్యక్తి, ఫోన్ తీసినది ఎవరో తెలుసుకోకుండా అలాగే అసభ్యంగా మాట్లాడేడుట. భర్త ఆమెని అనుమానించి, నోటికొచ్చినట్లు తిట్టేడుట. 'ఇకమీదట నీకు, నాకు ఏ సంబంధంలేదు. నీ ఇష్టం

వచ్చినచోటికిపో' అని తిట్టి, సుధ ఎంత చెప్పినా విన లేదుట. పైగా నాలుగు రోజుల్నుండి ఫోన్లు వస్తుంటే నువ్వు నాతో ముందే ఎందుకు చెప్పలేదు? ఏదో ఉంది. అంటూ ఆమెని వేధిస్తున్నాడుట. ఇటు ఈ ఫోన్ల గొడవ, అటు భర్త గొడవ.

''నాకు బ్రతకాలని లేదత్తా!'' అంది ఏడుస్తూ-

అంతా విని, మాలతి నవ్వేసింది.

''ఇంత మాత్రానికే అంత పెద్దమాటలెందుకే? ఇప్పుడేమయిందనీ? ఎవడో అప్రాచ్యపు వెధవ ఫోన్‌లో ఏదో చెత్త వాగుడు వాగితే, దానికింత రాద్ధాంతం.. ఛలేదానివే.''

''నీకు తెలీదత్తా! నువ్వా కాల్స్ వింటే నీకు తెలిసేది నాబాధ?''

''సుధా! చూడు, ఈ న్యూసెన్స్ నీ ఒక్కర్తికే అనుకు న్నావా? నీలాంటి వాళ్ళెందరున్నారో? నీకింకో విషయం చెప్పనా? నీకొచ్చిన ఫోన్ కాల్స్ లాంటివి నాక్కూడా వచ్చేయి. తెలుసా?''

సుధ ఆశ్చర్యంగా చూసింది.

''నిజం సుధా! నాలుగురోజుల్నుంచి నీలాగే బాధ పడ్డాను'' అంటూ జరిగిందంతా చెప్పింది. ''మీ మామయ్య నాకు ధైర్యం చెప్పకపోతే నేనూ నీలాగే ఏడుస్తూ కుర్చునేదాన్ని. నీకీ ప్రోబ్లం ఉందని తెలీదు. నాకు కాస్త మనశ్శాంతిగా ఉంటుంది ఈరోజు వెళ్ళ మంటే వచ్చేను. నేను బద్ధకించి రావడం మానేస్తే నువ్వేం చేసేదానివో- ఇంకానయం.. అయినా సుధా! నేనేదో పెద్దదాన్ని- నిన్నటిదాకా కాలేజీకెళ్ళి చదువుకున్నదానివి. ఆపాటి ధైర్యం లేకపోతే ఎలాగే? ఫోన్‌లోనేగా నోటికొచ్చినట్టు వాగే సదుపాయం ఉంది? శుభ్రంగా ఇష్టం వచ్చినట్టు తిట్టాల్సింది. వెధవని!''

నిన్నటిదాకా తనెలా ప్రవర్తించిందీ మర్చిపోయి, సుధకంటే పదేళ్ళు పెద్దదైన ముప్పయ్యేళ్ళ మాలతి ఆరిందాలా మాట్లాడింది.

''ఇప్పుడేం చేద్దాం అత్తా?'' అంది సుధ.

''ఏదో ఆలోచిద్దాం. నువ్వు ముందు ముఖం కడు క్కుని తయారయిరా! అలాబయటికెళ్ళి తిరు గుదాం. మనవాళ్ళు వచ్చేలోగా ఆవెధవెవడో తేల్చు కుందాంలే...''

''ఏదో ఒకటి చెయ్యాలత్తా.''

''చూద్దాం.. నువ్వు ముందు తెములు!'' తొందర పెట్టింది మాలతి.

ఇద్దరూ ఐదునిముషాల్లో బయటికొచ్చి ఏవో మాట్లా డుకుంటూ నడుస్తున్నారు.

ఇంతలో ఇంచుమించు తన వయసే ఉన్న ఒకామె మాలతిని పరిశీలనగా చూస్తూ ''మీరు.. నువ్వు.. మాలతి కదూ!'' అంది.

''ఆ.. మీరు?''

''నేనే- పావని- గుర్తుపట్టలేదా నన్ను?'' అంటూ కళ్ళద్దాలు తీసింది.

''అబ్బ! ఎన్నాళ్ళకి నిన్నుచూసేను. బాగున్నావా?'' సంతోషంగా అంది మాలతి.

''అవునూ- ఈ అమ్మాయి, నువ్వు..'' పావని అడుగుతోంటే సుధ నవ్వి, ''ఆంటీ.. మాలతి మా అత్త'' అంది.

''అలాగా! భలేగా ఉంది. మేం ఇద్దరం చిన్నప్పటి ఫ్రెండ్స్‌మి. ఏమే- ఏం మాట్లాడవు? ఈఊర్లోనేనా ఉండేది? ఎక్కడ? పిల్లలా- ఏం చేస్తున్నారు? మీవారు ఏం చేస్తున్నారు?'' గబగబా అడిగింది పావని.

మాలతి జవాబు చెప్పేలోగా పావని ఆమె చెయ్యి పట్టుకుని, ''మా ఇల్లు ఇక్కడే. రండి మాట్లాడు కుందాం. ఎన్నాళ్ళయిందో కదా'' అంది నడుస్తూ.

మాలతి ''సుధ నీకు ముందే తెలుసా?'' అడి గింది.

''ఆ! ఫోన్ పరిచయం. ఆమధ్య డిస్కౌంట్ ఆఫర్ ఇచ్చేరుకదా? అప్పుడు వీళ్ళూ, మేం ఒక్కసారే కనె క్షను కోసం ఎక్స్చేంజికి వెళ్ళేం. అక్కడ గంటలు గంటలు నించునేసనే కదా! అక్కడే పరిచయం అయేరు- మా ఇద్దరికీ ఒక్కసారే కనెక్షను వచ్చింది.'' పావని ఉత్సాహంగా అంది.

''ఆ! మాయదారి ఫోను- వచ్చిందగ్గర్నుండి మన శ్శాంతిలేదు'' గొణిగింది సుధ.

''ఇదే మా ఇల్లు- రండి'' పావని గబగబా లోపలికి వెళ్ళింది.

''కూర్చోండి- ఇప్పుడే వస్తాను'' అందామె.

ఇద్దరూ కూర్చున్నారు. ఆ హాలు నానుకుని ఉన్న గదిలో ఎవరో ఒకతను కుర్చీలో కూర్చుని ఫోన్లో మాట్లాడుతున్నాడు. అతను వెనక్కి తిరిగి ఉన్నాడు. మాటలు మాత్రం వినిపిస్తున్నాయి. ఇద్దరూ నిర్ఘాంత పోయేరు. అదేగొంతు- అవే మాటలు-

షాక్ నుండి తేరుకునే లోగానే పావని కూల్‌డ్రింక్స్ తెచ్చి ఇచ్చింది.

''ఇప్పుడు చెప్పవే! మీవారేం చేస్తుంటారు? పిల్ల లెందరు? నువ్వేం చేస్తున్నావ్?''

''ఆగవే! కొంచెం..'' నవ్వింది మాలతి. ''నీ దూకుడు తగ్గలేదు.''

ఇద్దరూ కబుర్లలో పడ్డారు. సుధ లేచి గోడనున్న ఫోటోలు చూస్తూ, ఆ గదిలోంచి వినవస్తున్న మాటల్ని ఓ చెవితో వింటోంది. సందేహం లేదు-- ఆ గొంతు-- అవే మాటలు. ఇక్కడ- ఇతను ఎవరు?

సుధకి తలనొప్పి మొదలైంది. విసు గ్గా ఉంది. మాలతి వైపు చూసింది. స్నేహితురాళ్ళిద్దరూ ఈలోకంలో లేరు. ఒకటే కబుర్లు.

''అత్తా! మనం వచ్చి చాలాసేప యింది. ఇక వెళ్దామా?'' అంది.

''అదేంటి సుధా!

## అత్తాకోడళ్ళ దేవాలయం


ఇదేమి విచిత్రమనుకుంటున్నారా? నిజమే. మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌లోవున్న సాస్ బహూమందిర్ అటువంటిదే. ఈ గుడిని 1093 ఎ.డి.లో నిర్మించారని చరిత్రకారులు స్పష్టం చేసారు.

- చిన

## మంచి ఎగ్జిబిషన్

ఆసియా ఖండంలోని ఫిలిప్పయిన్స్ క్రిస్టమస్ పండుగ కోసం సర్వసన్నాహాలు మొదలుపె ట్టారు. ఈ టైమ్‌లో వాళ్ళకు వేసవిలా ఉంటుంది గనుక పండుగ ఎలా సెలబ్రేట్ చేసుకోవాలా అని కంగారు పడుతుండగా, అక్కడి ప్రజల కోసం 'మనీలా'లో ఓ పెద్ద కంపెనీ మంచు ముక్కలతో కృత్రిమంగా ఉండేలా పెద్ద ఆర్కిటెక్ట్స్‌తో సలహాను పొంది, ఓ మంచి ఎగ్జిబిషన్ మొదలుపెట్టారు. ఈ ఎగ్జిబిషన్‌లోకి ఒకసారి ఎంట్రయితే అక్కడి చలి భరాయించలేరు. స్వెటర్స్ వేసు కుని వెళ్ళే ఈ ఎగ్జిబిషన్ చిన్నపిల్లల్నేకాదు, పెద్దలను సహితం ఆకట్టుకుంటోందట. చిన్నపిల్లలు జారే జారుడుబండలు, మంచి శిల్పులు చెక్కిన శిల్పాలు, పక్షులు నివశించే వృక్షాలు.. ఇలా అన్నీ మంచుతో ఆ సంస్థ నిర్వాహకులు అమర్చిపెట్టారుట. లక్షలాది ప్రజలు తండోపతండాలుగా ఈ ఎగ్జిబిషన్ చూసి మురిసిపోతున్నారుట. మరి మీరూ ప్రయత్నించి చూడండి!

- రాజీ



## కుష్బూ పెళ్లెప్పుడో?



కుష్బూ ఫస్ట్‌లవర్ ప్రభు హ్యాండిచ్చాడు. ఇప్పుడు సుందర్ నా ఊహాసుందరుడు అని మురిసిపోతోంది కుష్బూ. ఆమె సంతోషం తనకేమీ పట్టనట్టు వుండిపోయాడు దర్శకుడు సుందర్. ఇది అరవ ఇండస్ట్రీ చెవులు కొరుక్కుంటోన్న విషయం. ఒకప్పుడు ఆమెకు తమిళ ప్రేక్షకులు గుడి కట్టారు. అదేంటో సుందర్ కనీసం 'తాళి' అయినా కట్టడా? ఏమంటావ్ సుందర్?

## తప్పేంటిట?

★ రంభ వెంట వాళ్లమ్మ వుండకపోతే రంభకు తోచదు. మమ్మీని అడగండని చెబుతుంది (అన్ని విషయాల్లో కాదండోయ్). అయితే తప్పేంటని ఎదురు కృశ్చనేస్తోంది.

★ పెళ్లిసందడి హిట్టయినా నాకు అవకాశాలు ఇవ్వలేదు తెలుగు ఇండస్ట్రీ. ఆ తప్పు నాదా? అందులో నా తప్పేంటిట. వేషాల కోసం వేషాలేసి దేభిరించటం నావల్ల కాదంటోంది దీప్తిభట్నాగర్. ఈ తల తిక్కే కొంప ముంచిందని ఎప్పుడు తెలుసుకుంటుందబ్బా!

-రాజీ

ఏం తొందర? మీవారు ఊర్లో లేరటగా? కాస్సేపు కూర్చోండి'' అంది పావని.

''లేదాంటీ! నాకు ఒంట్లో బాగాలేదు. నేనుండలేను- తల పగిలిపోతోంది'' అంది సుధ కణతలు నొక్కుకుంటూ.

''ఇప్పటిదాకా బాగానే ఉన్నావుకదా?'' పావని అనబోతుంటే మాలతి అడ్డుతగిలి, ''లేదే! దానికి చికాగ్గానే ఉంది. మేం వెళ్ళాలి.'' అంటూండగానే లోపల్నుండి అతను వచ్చాడు.

''ఈయనే మావారు. హరగోపాల్. బిజినెస్ చేస్తుంటారు. ఏవండీ! ఇది మా ఫ్రెండ్ మాలతి- ఈ అమ్మాయి సుధ. మాలతి మేనగోడలు- వీళ్ళూ మన వీధిలోనే ఉంటున్నారు'' పరిచయం చేసింది.

ఇద్దరూ నమస్కారం చేసేరు.

అతను నవ్వి, ''నేను రాగానే మీరు లేచేరేం, కూర్చోండి'' అన్నాడు.

''మేం వచ్చి చాలాసేపయిందిలెండి!'' అదోలా అంది సుధ.

''మీరూ, మీఫోన్లూ- ఎప్పుడూ అదే ధ్యాస.. ఇంటికెవరొచ్చినా పట్టదు?'' చిరుకోపంగా అంది పావని.

''ఎవరో ఒకరు దొరికితే ఒకరు దొరకరు.. ఎన్ని సార్లు చేసినా ఎవరూ ఎత్తడంలేదు. నేనేం చెయ్యను? లైనులో దొరికేదాకా ట్రై చెయ్యాలా? వద్దా?'' అన్నాడు. మాలతి వాచీ చూసుకుంది. ఆమెకేదో తట్టింది. ఆలోచనలో పడింది.

''అంత ట్రై చేసినా దొరకనిది ఎవరండీ?'' అడిగింది పావని.


''ఎవరోలే! ఎవరంటే నీకు తెలుస్తుంది?'' అన్నాడు విసుగ్గా.

''అదికాదు.. వాళ్ళెవరో ఫోన్ చేస్తే మీకు చెప్తాను. అందుకని...''

''అక్కర్లేదు. నా ప్రయత్నాలు నేను చేసుకుంటాను'' అంటూ బయటికి వెళ్ళిపోయాడు.

మాలతి, ''పావనీ! మీవారిదేం బిజినెస్?'' అని అడిగింది.

పావని కాస్త గర్వంగా చెప్పింది, ''ఈయనది ఎక్స్‌పోర్ట్ ఎండ్ ఇంపోర్ట్ కంపెనీ... ఎప్పుడూ బిజీనే. ఈయన వ్యాపారం సగం ఫోన్లమీదే నడుస్తుంది. ఇదివరకు ఇంట్లో ఫోనుండేదికాదు. పాపం చాలా ఇబ్బందిపడేవారం. ఆమధ్య డిస్కౌంట్ ఆఫర్ పెట్టేరు కదా! అప్పుడు కనెక్షన్ కోసం అప్లై చేస్తే నాలుగు రోజుల క్రితం వచ్చింది. ఫోన్ వచ్చిన దగ్గర్నుండి అలా ఎవరెవరికో ఫోన్లు చేస్తూనే ఉన్నారు. ఈ ఫోన్ లేనప్పుడెలా ఉండేవారో కానీ...'' నవ్వింది.




''ఎవరికి చేస్తారో, ఏం మాట్లాడతారో నీకు తెలీదా?''

''నాకెందుకే ఆయన ఫోన్ల గొడవ? అప్పుడప్పుడు ఏదో- మధ్య మధ్య విన్పిస్తుంది. ''రేటెంత? ఇప్పుడు రానా.. అంటూ.. ఎప్పుడూ బిజినెస్ గొడవే కదా? ఏం కొంటారో ఏం అమ్ముతారో నాకు చెప్పరు. నేను ఫోన్లో మాట్లాడుతున్నప్పుడు నన్ను డిస్టర్బ్ చెయ్యద్దంటూ విసుక్కుంటారు. అందుకే ఆయన ఫోన్లు అవీ నేను పట్టించుకోను. అసలు ఆయనకి వచ్చే ఫోన్లకన్న, ఈయన చేసేవే ఎక్కువ. ఫోన్ బిల్లు ఎంతొస్తుందో ఏంటో?''

''నీకు చేస్తారా?''

పావని సిగ్గుగా నవ్వింది. ''ఆ అప్పుడప్పుడు చేస్తారు. ఏదేదో మాట్లాడతార్లే.. నాతో మాట్లాడితే రెచ్చిపోతారు. ఇంట్లో మాట్లాడుకోవచ్చుకదా అంటే వినరు. నీకు తెలీదు- ఎవరో పరాయివాడిలాగ, లాగ మాట్లాడతారు. నేను గట్టిగా తిట్టబోతే ''నేనే! అంటూ నన్ను ఆటపట్టిస్తారు. ఆయనకదో సరదా. అదో థ్రిల్‌ట.''

వింటున్న మాలతికి ఒళ్ళు మండిపోతోంది.

''సర్లే! మేం వస్తాం. చాలాసేపయింది'' అంది.

ఇద్దరూ బయటికొచ్చి నడుస్తుండగా సుధ అంది-

''అత్తా- ఆయన.. మీఫ్రెండు..'' అయోమయంగా ఉంది నాకు.

మాలతి సడన్‌గా, ''సుధా! ఒక్కనిమిషం. ఇప్పుడే వస్తాను!'' అంటూ గబగబా వెనక్కి వెళ్ళి, గుమ్మంలో నిల్చున్న పావనితో, ''పావనీ! మాఇంటికి నువ్వు రావే- కాస్సేపు కబుర్లు చెప్పుకోవచ్చు'' అంటూ తమ ఎడ్రస్, ఇంటి గుర్తులు చెప్పింది.

పావని, ''నువ్వు మళ్ళీ వెనక్కి వచ్చేవే, తప్పకుండా వస్తాను!'' అంది.

● ● ●

కాలింగ్ బెల్ విని తలుపుతీసింది సుధ.

''మీరా! రండాంటీ!'' అని, ''అత్తా- ఎవరొచ్చారో చూడు'' అంది కొంచెం గట్టిగా.

పెరట్లో ఉన్న మాలతి ''అరే, నువ్వా! రా కూర్చో'' అంటూ ఫ్రిజ్‌లోంచి చల్లటి మంచినీళ్ళు తెచ్చి ఇచ్చింది.

పావని గటగటా తాగేసి, ''నువ్వు ఉంటావో ఉండవో అనుకుంటూనే వచ్చేను'' అంది. ''సుధా నువ్విక్కడికి ఎప్పుడొచ్చేవు?'' అంది పావని.

''ఉదయం వచ్చేనాంటీ! ఒక్కర్తినే ఉండలేక-'' అంది నవ్వుతూ.

పావని, మాలతి కబుర్లలో పడ్డారు. సుధ మధ్య మధ్య మాట్లాడుతోంది. ఫోన్ రింగయింది. మాలతి లేచివెళ్ళింది. ఒక నిమిషంలోనే విసురుగా బయటికొచ్చింది. సుధ గ్రహించింది.

పావని ఆశ్చర్యంగా చూస్తూ ''ఏంటే అలా ఉన్నావ్? ఎవరూ?'' అడిగింది.

సుధ అందుకుని, ''ఆంటీ! ఎవడో భ్రష్టుడు. చీటికీ మాటికీ ఫోన్లు చేసి తెగ విసిగిస్తున్నాడు. నాక్కూడా.. ఐదారు రోజుల్నుండి ఇద్దర్నీ తెగ విసిగి పోతున్నాం. ఆ రాస్కెల్‌గాడిని తిట్టినా పట్టించుకోవ డంలేదు'' అంది.

మాలతి, ''ఆ దరిద్రుడెవడోగానీ, ఎన్ని తిట్టిపోసినా చీమూ నెత్తురూలేదే. సిగ్గు, లజ్జా, మంచి మర్యాద ఏం లేవు. ఎంత అసహ్యంగా వాగుతాడో తెల్సా? ఎదురుగా కనిపిస్తే నాలుక చీరేద్దాం అన్పిస్తుంది. ఛండాలుడు.. ఫోన్ రింగయిందంటే చాలు చిరాగ్గా ఉంటోంది. ఏదో ముఖ్యమైనదనుకుని తీస్తే- వీడు- వాగుడు- సరేనని తియ్యడం మానేస్తే, అవసరమైన విషయాలు మిస్సవుతున్నాను. కంప్లైంట్ ఇద్దామంటే ఈయన ఊర్లోలేరు'' అంటూ నాలుగు రోజుల క్రితం నుండి జరిగిన రాద్ధాంతం అంతా చెప్పింది.

పావని చాలా ఆశ్చర్యపోయింది. ''ఈసారి ఫోన్ వస్తే నాకు చెప్పు. మా ఆయనకి టెలిఫోన్ డిపార్ట్‌మెంట్లో బాగా తెలిసినవాళ్ళున్నారు. ఈ విషయం చెప్తాను.''

''చూద్దాంలే'' అంటూ మాలతి టిఫిన్ చెయ్యడా నికి వంటింట్లోకి వెళ్ళింది. సుధ కూడా వెనకాలే వెళ్ళింది. ఉల్లిపాయలు తరుగుతుంటే మళ్ళీ ఫోను.

''సుధా! ఒక్కసారి చూడు'' అంది మాలతి.

''ఊహు, నేను తియ్యను. నాకు వణుకు వస్తోంది. నువ్వే చూసుకో'' అంది.

మాలతి లేచేలోగా పావని, ''నేను చూస్తానుం డండి'' అంటూ వెళ్ళి తీసింది.

''హలో'' అంది మెల్లిగా.

అవతల్నుండి వస్తున్న మాటలు వింటూనే పావని గట్టిగా అరిచింది. ''రాస్కెల్- ఎవడ్రానువ్వు? ఎవర నుకుని వాగుతున్నావ్‌రా? పింజారి వెధవా? నాలుక చీరేస్తాను, జాగ్రత్త! నీకు అమ్మా, ఆలీ లేరా? మీ అక్కతోనో, చెల్లితోనో వాగరా- తెలుస్తుంది. ముష్టివె ధవా! నీ మొహానికి ఫోనొకటా- రోగ్-'' ఇంకా- ఇంకా పరమఘోరంగా ఇంగ్లీషు, తెలుగు కలిపి చాలా గట్టిగానే అరుస్తుంటే, మాలతీ, సుధ చేతిలో పని వదిలేసి గబగబా వచ్చేరు. ఆశ్చర్యంగా నిలబడి పోయిన ఆ ఇద్దరినీ చూసి, పావనే ముందుగా తేరు కుని నవ్వింది.

''అసలు వాడిని కాదే! మిమ్మల్నే తిట్టాలి ముందు. నన్నడిగితే మీదేనే తప్పంతా...'' అంది కోపంగా.

ఇద్దరూ మొహాలు చూసుకున్నారు.

పావని అక్కడున్న కుర్చీలో కూర్చుని అంది- ''మాలతీ! సుధా, అసలు మీరు ఇద్దరూ ఇంత వాజ మ్మల్లాగ ఉండబట్టే, వాడు అలా వాగుతున్నాడు. మాలతీ! కాస్తో కూస్తో చదువుకున్నదానివి. పదిమం దిలో తిరుగుతున్నావు. సిటీలో ఉంటున్నావు. కాస్త నోరుపెట్టుకుని నాలుగు దులిపేస్తే ఎందుకు వాడు మళ్ళీ నీకు ఫోన్ చేస్తాడు? ఫోన్ కాల్స్‌కి భయపడి ఫోన్ తియ్యడం మానేస్తావా? ఎన్నాళ్ళిలా జరుగు తుంది? సుధా! నిన్నటిదాకా కో-ఎడ్యుకేషన్ కాలే జీలో చదివిన దానివి కదా! ఏం చేతకాని దానిలాగ ఒక ఫోన్ కాల్‌కి భయపడ్డం ఏమిటే? రాతియు గంలో ఉన్నారా? కంప్యూటర్ యుగంలో ఉన్నారా? ఊరికే ఇంట్లో కూర్చుని వాణ్ణి తిట్టుకోకపోతే, ఫోన్‌లోనే వాడిని అమ్మా తల్లీ చేసి నోటికొచ్చినట్లు తిట్టిపొయ్యా ల్సింది. కంప్లైంటు ఇవ్వడానికి మగాళ్ళు ఎందుకే? అవసరం మీది.. ఒకటి రెండుసార్లు అలాంటి కాల్స్ రాగానే మీరిద్దరూ వెళ్ళి ఆపని చేసుంటే వాడి నోటికి ప్పుడో తాళం పడేది. కనీసం కంటికి కనబడని వాడి మీద ఫోన్లో అయినా మీకోపం చూపించుకో లేకపోతే మీరెందుకు పనికొస్తారే? మీ పిరికితనం కనిపెట్టే వాడలా రెచ్చిపోతున్నాడు. మనం ఇలాంటి వెధవల్ని ఊరికే వదిలిపెట్టకూడదు. మీకు చేతకాకపోతే నేనే వాడి అంతు తేలుస్తాను. ఇంటికి పిలిచి, తాట వలి పించాలి ఇలాంటివాళ్ళకి...'' ఆవేశంగా అంది.

''సర్లే! అందరూ నీలాగే ఉంటారా? అలిసిపో యావు. ఇంద. అంటూ కాఫీ ఇచ్చింది మాలతి.

కాస్సేపయాక పావని, ''నేనింక వెళ్తానే- నేనింత సేపూ చెప్పింది కాస్త బుర్రలో పెట్టుకోండి'' అని వెళ్ళి పోయింది.

ఇంకో రెండురోజులు ప్రశాంతంగా గడిచేయి. ఆరోజు పోస్ట్‌లో మాలతికి ఓ కవరు వచ్చింది. అందులో ఇలా ఉంది.

''మాలతీ, సుధా!

ఫోన్ చెయ్యకుండా ఉత్తరం రాస్తున్నానని ఆశ్చ ర్యంగా ఉందా? మీకు ఓ గుడ్‌న్యూస్. ఇకమీదట మీకు అలాంటి ఫోన్‌కాల్స్ రావు. మా ఇంటి ఫోన్ డిస్కనెక్ట్ చేయించేను. ఆరోజు మీ ఇంట్లో నేను విన్న గొంతు మా ఆయనదే అని నాకు తెలుసు. నాకడుపు మంట తీరేదెలా? అందుకే కసితీరా తిట్టేను. మా ఇంట్లో అయితే ఫోన్ తీయించేనుగానీ, మా ఆయన లాంటివాళ్ళు ఇంకా ఎందరో? అందరి ఫోన్లూ తీయించేసి, అందర్నీ నేను మార్చలేనుగా? నాకు చేతనయినంత వరకు చేసేను. అందుకే మనమే మారాలి. ప్రతీదానికీ మగాళ్ళమీద ఆధారపడ్డం మానేసి, కాస్త ధైర్యం, చొరవ చూపిస్తేగానీ నెగ్గలేం.

ఫోన్ సరదాకొద్దీ గంటల తరబడి, రోజుల తరబడి నిల్చుని డిస్కౌంట్‌లో సంపాదించుకున్న ఫోను డిస్క నెక్ట్ చేయించేక నాకు చాలా నిశ్చింతగా ఉంది. ఇకమీ దట మీరూ నిశ్చింతగా ఉంటే నాకింకేం కావాలి? ఇన్నాళ్ళూ మిమ్మల్ని బాధపెట్టినందుకు మా ఆయన్ని క్షమించగలరా?

ఉంటాను-
పావని.

''పాపం! పావని'' అనుకుంటూ తేలిగ్గా ఊపిరి పీల్చుకుంది మాలతి. ★



# చూడలేదు

మెజీషియన్ (కుర్రవాడితో): ''బాబు, ఒకసారి స్టేజ్ మీదకి రా!''

ఆ కుర్రాడు స్టేజ్‌మీదకి వచ్చాక, మెజీషియన్ ఇలా అన్నాడు- ''బాబూ నన్నింతకు ముందెప్పుడూ చూళ్ళేదు కదూ!''

కుర్రాడు- ''లేదు నాన్నగారు.''

# మాట్లాడలేదు

ముసలాయన (తన పక్కన కూర్చున్న ఒక బాబుతో): ''నువ్వు చాలాసేపటి నుంచి ఏదో మాట్లాడుతున్నావు. ఆ మాట్లాడేదేదో కాస్త గట్టిగా మాట్లాడు. నాకు కాస్త చెవుడుంది.''

కుర్రాడు: ''నేను మీతో మాట్లాడట్లేదంకుల్, చ్యూయింగ్ గమ్ తింటున్నా!''

**- సింధు** (హైదరాబాద్)

# మళ్ళీ చెప్పు

''మగాళ్ళకన్నా ఆడాళ్ళు ఎక్కువ మాట్లాడతారు. సరాసరిని రోజుకి మగాళ్ళు రెండువేల మాటలు ఉప యోగిస్తే ఆడాళ్ళు నాలుగువేల మాటలు ఉపయోగి స్తారని ఓ సర్వేలో తేలింది తెలుసా!'' అన్నాడు భర్త ఎగతాళిగా.

''అవును. మొగుడికి ఒకటికి రెండుసార్లు చెపితేకాని అర్థంకాదు కదామరి!'' అంది భార్య విలాసంగా నవ్వుతూ.

''ఏమిటది? మళ్ళీ చెప్పు!'' అన్నాడు భర్త అలవా టులో పొరపాటున.

**- తటవర్తి రామచంద్రరావు (న్యూఢిల్లీ)**

